11.మనస్సులోనే ప్రవర్తనానియమావళి సారము,పని నిర్వహణ యొక్క సారము ఏరకంగా అమర్చి వుంటే ఆ మనస్సులోనే మనిషిగా మనం అనుభవించిన అనుభవాన్ని పొందాము?

ప్రవర్తనానియమావళి యొక్క సారము:

ప్రవర్తన అనగా జీవం తోటి జీవస్థితి యొక్క లింకులతో కూడుకోబడి జీవించే విధానంలో బుద్ధి అలవరిక ప్రవర్తన అని జీవప్రమాణికము స్థూలతొడుగులో ప్రథమనాడీ యందు కణకదలిక సారాంసయుతతీగలోని వివరణకు తగ్గట్టుగా కదిలే విధానంలోనే తల్లివివరణ అయినట్లైతే తల్లి ప్రవర్తన అని అదే విధముగా తండ్రి వివరణ అయినట్లైతే ఆ వివరణకు తగ్గట్టుగా జీవప్రమాణికము కదిలే యక్క విధానంలోనే వినడము,చూడటము,మాట్లాడటము,చేత,నడక ఇవన్నియు పైభాగాల అలవరికలో లోపల జీవం కదిలే యొక్క విధానంలోనే కదులును కావున ఇది మనిషి నడక అని,చక్కటి ప్రవర్తన అని తేలును.అదే విధముగా నాలుగు కోణాల వివరణాయుత విషయ అల్లికతో కూడుకోబడిన దారి అనుటలో ఆ విషయంలో పొరప్రభావితంగా ప్రవేశపెట్టి మంచి,చెడు,స్వార్థము,కుల్లు ఇవి పొరప్రభావితములు లోతుకు పోయేకొలది మంచి ప్రవర్తన అని, చెడు ప్రవర్తన అని జీవం కదులుటలో పైభాగాలు కదులుట యందు ప్రవర్తనారీతి అలబడుతు పోవును.అలా జీవిత కాలమంతా తోటి జీవస్థితి లింకులతో జీవించే కొలది జీవస్థితులను అలబడేది ప్రవర్తనారీతి.ప్రవర్తనానియమావళి యొక్క సారము అని అనుటలో ఒక్కొక్క కోణపులోతు వివరణకు తగ్గట్టుగా జీవస్థితి యొక్క ప్రమాణికము కదులుట యందు కాలగర్భం నుంచి ప్రాకృతిక మండల అలవరిక ద్వారా రసస్థితి ద్రావకాలు వుత్పన్నమై జీవమునకు అలబడే ప్రవర్తనారీతిని బట్టి రసద్రావకాలను ఏకంచేసి కణకదలిక సారాంసయుతతీగకు అందించుట యందు ప్రవర్తనారీతిలో అలబడే సారము కావున ప్రవర్తనానియమావళి యొక్క సారము అనెదము.ఆ సారము ఆధారంగానే జీవప్రమాణికము నిరంతరము కదులుతూనే ఉండును.

నియమావళి: స్త్రీ ప్రవర్తన,పురుష ప్రవర్తన,తల్లిప్రవర్తన,తండ్రిప్రవర్తన,సోదరి-సోదరుడుల ప్రవర్తన అలా అనుభవలోతుల్లోకి పోయేకొలది ప్రవర్తనారీతి ప్రక్కదారి పట్టకుండా ఒక్కొక్క పాత్రపోషణలో ఎంతవరకు ఉండాలో కాలం నిర్దేశించుట యందు ప్రతిఒక్క ప్రవర్తనకు ఒక నియమావళిని

అలవరుస్తూ పోవడం జరిగెను.పూర్తి లోతు అలబడుతు పోవుట యందు నియమావళి వర్తిస్తూ పోవును.

పనినిర్వహణ యొక్క సారము:

అన్ని కాలక్రమ నడకలో అలవరచిన కోణాల వివరణాయుత విషయఅల్లికలతో కూడుకోబడిన దారులు అనుటలో ఒక్కొక్క కోణపులోతుకు ఒక రకమైన పనిక్రమతీరు అలబడి కోణపులోతుల వివరణ పెరిగేకొలది పనిక్రమతీరు కూడ పెరుగుతు పోవును.అలా రకరకాల కోణ వివరణలను బట్టి రకరకాల పనిక్రమములు కూడ కాలాల అనుసారిక పరనడుమున కాలగర్భంలో నుంచి పుట్టుకొచ్చి మాండలికం యందు నింపబడటం జరుగును.అలా కోణపులోతు యందు వివరణాత్మక అలవరికలో జీవప్రమాణికం కదిలే విధానాన్ని బట్టి దృష్యచిత్రీకరణగా ప్రకృతి మలచ బడటంలో ఒక్కొక్క కాలానుసారికంలో వస్తు తయారీదాయక నిర్వహణలు మలిచే యొక్క విధాన తీరులోనే జీవాన్ని కదిలిస్తూ అలా జీవం కదులుట యందు ప్రథమనాడీ,పిల్లనాడులు,నర్వులు, నాళాలు కదులుట యందు జీవానుభవంలో చేతికి ప్రతియొక్క పనిక్రమతీరు వచ్చెను.కాబట్టి ప్రతిఒక్క కోణపులోతుకు ఒక పనిక్రమతీరు అనుటలో ఒక తల్లినడకను అనేక కోణాలలో చూపుతు పోవుట ద్వారా ఒక్కొక్క పనిక్రమతీరు లోతుగా అలబడుతు పోవును.దానికి తగ్గట్టుగానే ప్రకృతి దృష్యాలను మలుస్తూ వచ్చును.అలా మన అనుభవంలో నుంచి పుట్టుకొచ్చిన చిన్న గుండుపిన్నుసూది మొదలు అనేక వస్తు వస్త్ర సామాగ్రేతరములన్నియు మన అనుభవపూర్వక దృశ్యచిత్రీకరణలోనే తయారుకాబడినవి.కాబట్టి ప్రతిఒక్క పనిక్రమము కాలగర్భంలో నుంచి పుట్టుకు రావుటలో కాలగర్భానికి నాభి మధ్యమ భాగానికి లింకులు అలవరిచి నాభి యొక్క మధ్యమభాగం మొదలు ప్రథమనాడీలోని జీవమును పనిక్రమ నిర్వహణలో కదిలించడం జరుగును.అలా పనిక్రమ నిర్వహణ పరనడుమున తయారుకాబడే వస్తు నిర్వహణలకు గాను ముడి సరుకులైన మట్టి,రాయి,ఇనుము,ఉక్కు,రాగి,ఇత్తడి,బంగారం ఇవన్నియు ప్రాకృతిక మండలం నుంచి వెలువరింపబడే రసద్రావకాలే కావున మన అనుభవలోతుల స్థిరస్థితులను బట్టి ఈ ద్రావక నిర్వహణలు పుట్టుకొచ్చెను.